---

చెలియా చెలియా తెలుసా... కలలే కలలై మిగిలే మదిలో దిగులే రగిలే....

సఖియా మనసే అలుసా... కలిసే దారే కరువై కనులానీరే నదులై...

ప్రియురాలా కనవా నా ఆవేదనా... ప్రియురాలా వినవా ఈ ఆలాపన...

వలపే విషమా వగపే ఫలమా ప్రణయమా ||చెలియా||

ఎదలో ఒదిగే ఎదనే... ఎదుటే దాచిందెవరు...

ఆశై ఎగిసే అలనే... మాయం చేసిందెవరు...

వినపడుతున్నది నామదికి... చెలి జిలిజిలి పలుకుల గుసగుసలు...

కనబడుతున్నవి కన్నులకీ... నినమొన్నల మెరిసిన ప్రియలయలు...

ఇరువురి ఎదసడి ముగిసినదా... కలవరముల చెర బిగిసినదా...

చెలియా చెలియా దరిరావా... సఖియా సఖియా జత కావా...

ఓ....ఓ.... రెప్పల మాటున... ఉప్పెన రేపిన మేఘం ఈ ప్రేమ ||చెలియా||

గతమే చెరిపేదెవరు... దిగులే ఆపేదెవరు...

కబురే తెలిపేదెవరు వలపే...

జననం ఒకటే తెలుసుమరి... తన మరణం అన్నది ఎరుగదది...

కాదని కత్తులు దూస్తున్న... మమకారం మాత్రం మరువదది...

చరితలు తెలిపిన సత్యమిదే... అంతిమ విజయం ప్రేమలదే...

చెలియా చెలియా విడువకుమా... గెలిచేదొకటే ప్రేమ సుమా...

ఓ...ఓ... గుండెల గుడిలో.. ఆరక వెలిగే దీపం ఈ ప్రేమ ||చెలియా||

www.telugulyrics.org